Regd. No. HNb. 28 | 12 పేజీలు 75 పైసలు | 22-10-1982 శుక్రవారం

ఇంద్రధనస్సు రంగుల్లో
వన్నెచిన్నెల వస్త్రాలున్నాయి
ఒకసారి విచ్చేయండి
VIMAL
అథరైజ్డ్ షోరూమ్
విమల్ శిల్క్ హౌస్
కాపువీధి- నెల్లూరు-1


# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు


సంపుటి 53 | సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 42


సుగుణా
SUGUNA
మోటార్లు, పంపుసెట్లు
మోనోబ్లాకులు.
Phone: 5189 Res. 5152
M/s మూర్తి ఇంజనీరింగ్ కం.
మసీదుపేట రోడ్డు-నెల్లూరు-1.

# తుఫానుకాదు- ఉప్పెనేవచ్చింది!

తుఫాననుకున్నాము. కాని అది తుఫాను కాదు: ఉప్పెన.

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం 18 తేదిరాత్రి శ్రీహరికోట ప్రాంతంలో కేంద్రీకృతమవుతుందని; దాని ప్రభావంతో నెల్లూరు జిల్లాలో గంటకు 120 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని; కుంభవృష్టిగా వర్షం కురుస్తుందని వాతావరణ శాస్త్రజ్ఞులు చేసిన హెచ్చరిక నిజమేయినా, దాన్ని కూడా కొంతవరకు తుఫాను తానే మారు చేసిందా అనిపిస్తుంది. తుఫాను తీవ్రత, పోకడ గమనిస్తే అది కేంద్రీకృతమైంది, తీరాన్ని దాటింది శ్రీహరికోట ప్రాంతంలో కాదు, దుగరాజపట్నం ప్రాంతంలోనని తేల్తుంది తుఫాను కేంద్రీకృతం కావడమే కాదు: అక్కడ ఉప్పెనవచ్చినట్లు తేలింది కూడా!



దుగరాజపట్నంవద్ద బకింగ్‌హామ్ కాల్వనుంచి దాదాపు ఫర్లాంగు దూరం కొట్టుకొచ్చిన పడవ

సాధారణంగా సముద్రంలో ఉప్పెన వచ్చినప్పుడు మంటలు రేగుతాయి: భయంకరమైన శబ్దం వినవస్తుందంటారు. కాని ఇక్కడ అవేమీ జరిగినట్టు లేదు. అయితే ఉప్పెనమాత్రం ఉధృతంగానే వచ్చిందని కళ్లారా చూసినవారు చెప్తున్నారు.

రాత్రి 12 గంటలప్పుడు సముద్రం పొంగిందట. అలలు ఐదారడుగుల ఎత్తులేచి, భయంకరంగా విరుచుకు పడ్డాయట. ఆప్రాంతంలో సముద్రానికి బకింగ్‌హాంకాల్వకు ఒకమైలు దూరం వుంటుంది. సముద్రంలోలేచిన ఉప్పెన బకింగ్‌హాం కాల్వదాటి, తర్వాత దాదాపు ఒకమైలు దూరం ప్రవహించిందట. దుగరాజపట్నంవద్ద బకింగ్‌హాంకాల్వ రేవుదాకావున్న ఎత్తుగావున్న కాలరోడ్డు

—శేషం 12వ పేజీలో

సింహపురికి
మాదొక
మధురమైన కానుక

BlueFox

బ్లూ ఫాక్స్

అధునాతనమైన
అద్వితీయమైన
అనన్యసదృశమైన...

బార్ & రెస్టారెంట్
(ఎయిర్ కండిషన్డ్)
మద్రాసుబస్టాండుదగ్గర
నెల్లూరు - ఫోన్ : 5144

ప్రారంభోత్సవం : 27-10-82

# కరువుకు తుఫానుకు ఏదైనా సంబంధం ఉందా?

నెల్లూరుజిల్లాకు తుఫాను రావేవచ్చింది. వస్తే తుపాను. లేకపోతే కరువు. ఇది నెల్లూరుజిల్లా పరిస్థితి.

సాధారణంగా ఈజిల్లాలో సెప్టెంబరు లోనే, లేకపోతే అక్టోబరులోనో కుండ పోతగా వర్షం కురవాలి. నవంబరులో కూడా భారీవర్షాలు కురుస్తాయి. అలాంటి వాతావరణం తారుమారైంది. అక్టోబరు 15 తేదీదాకా ఎండ మండి పోయింది. వానకురవకపోవడమేకాక, అంత ఎండకాయటం ప్రకృతి పరిణామ వరాతి.

అది తుపానుకు హెచ్చరికేనా అని పిస్తుంది. ఎప్పుడు తుఫానువచ్చినా దానికి ముందు ఆకాలంగా ఎండలు విపరీతం కావడం జరుగుతోంది. అంటే ప్రకృతి పరీక్షకు ఇది [illegible]. తో గత జిల్లాలో తుపాను సంభవించినప్పుడుకూడా, వాతావరణం [illegible] గానేవుంది.

ఇది వాతావరణ శాస్త్రజ్ఞులు పరిశీలించాల్సిన విషయం. వర్షాలు పడాలంలో కురవక, వర్షం పడవలసిన సమయంలో ఎండలు విపరీతంగా కాస్తే, అది మరొక ప్రకృతివిపత్తుకు దారితీస్తుందని అను భవం చెప్తుంది. దాన్ని శాస్త్రజ్ఞుల విశ్లే షించి, పరిశోధించి మాత్రమే, దాని మర్మ మేమిటో కరువుకు తుఫానుకున్నటువంటి సంబంధమేమిటో తేల్తుంది.

వాన కురవకపోతే, కరువు అను కొంటాం; ప్రభుత్వం కరువుపనులకు తక్కువయిచ్చినా తగిన కార్యక్రమాలు [illegible]. ఐతే, వాతావరణం ఇంత విపరీతంగా వున్నప్పుడు, అది తుఫానుకు హెచ్చరికగా ప్రభుత్వం తీసుకొని ముందు జాగ్రత్తలకు సిద్ధంకావడం మంచిదికాదా?

నెల్లూరు —కె. వి. కృష్ణారెడ్డి

## జనవాణి

### కరెంటు సెక్యూరిటీ వసూళ్లు ఆపాలి!

పోయిన అక్టోబరు నెలనుంచి కరెంటు బిల్లుల వసూళ్లలో కొత్తపద్ధతి ప్రవేశపెట్టారు. ప్రతినెలా కట్టాల్సిన మొత్తం కట్టకుంటే, మరునటి నెలలో డిస్కనెక్ట్ చేస్తున్నారు.

ఈ అక్టోబరు ఆఖరువాటికి లెక్క లు చూపి, విద్యుత్‌బోర్డు రైతుల బాకీపడితే వచ్చేబిల్లుల్లో జమచేయడం, రైతే బాకీ పడితే చెల్లించడం జరుగుతుంది. కొత్త బిల్లులపద్ధతి అమల్లోకి రావడంతో అద నపు సెక్యూరిటీ డిపాజిట్ వసూలుకు వ్యతిరేకంగా [illegible], 1980 [illegible] వసూలు డిపాజిట్ల నోటీసులివ్వడమే గాక, డిస్కనెక్షన్ నోటీసులుకూడా యిస్తున్నారు.

జిల్లాను కరువుప్రాంతంగా ప్రకటించినా, విద్యుత్‌బోర్డువారుమాత్రం ఈ వసూళ్ళు ఆపకపోవడం విచిత్రంగావుంది, అమానుషంగానూవుంది.

ఈ పద్ధతిని వెంటనే మానుకోకపోతే రైతులను ఇబ్బంది పాల్జేసినట్టవుతుంది. లెక్కలువేసేటప్పుడు, కెపాసిటర్లమీద వసూలుచేసిన వర్చార్జి, మునుపటి సెక్యూరిటీ డిపాజిట్లమీద వడ్డీకలిపి, చెల్లు వేసుకొని, కొరవకుమాత్రం బిల్లులు వేయడం న్యాయం.

మొలగనూరు -టి.వెంకటకృష్ణారెడ్డి

### శాసనసభ్యుల ప్రకటన

కాంగ్రెస్ (ఐ) వంటి పల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిగారి వివ్యాసంపై నెల్లూరు

—కొరవ 9వ పేజీలో

# ఆత్మకూరు వెట్టిచాకిరీ సిగ్గుచేటుకాదా?

ఆత్మకూరు తాలూకా దేపూరులో ఈనాటికీ వెట్టిచాకిరీ (అక్టోబరు 15) అమలులో వుండడం నిజంగా సిగ్గుచేటు. వెట్టిచాకిరీని రూపుమాపామని ఘనంగా శ్రీమా మోయించుకొనే ఈ కాంగ్రెసు ప్రభుత్వానికేగాక, ఈనాటి పత్రికా వసమాజానికికూడా ఇది అవమానకరం. విజయవాడదగ్గర క్వారీలో వెట్టిచాకిరీ చేస్తున్న వందలాది తమిళ కార్మికులను గూర్చి ఒక తమిళ పత్రికలేమరు వెలుగులోకి తెచ్చి, వార్ని కాపవిముక్తులను చేయడానికి సాయపడినట్లే, మీరు కూడా జిల్లాస్థాయిలో జరుగుతున్న ఈ దురంతాన్ని బహిర్గతంచేయడం పంతోషకరం.

ఐతే దీనిమీద ప్రభుత్వం ఏమిచర్య తీసుకున్నది? అసలు ప్రభుత్వం ఈ వెట్టిచాకిరీని గూర్చి పట్టించుకున్నదా? ఆ గ్రామంలో హరిజనులకు జరుగుతున్న అవమానాన్ని గూర్చి విచారించిందా? వారి పరిస్థితులు మెరుగుపర్చడానికి, వెట్టిచాకిరీ నుంచి విముక్తి కల్గించడానికి పూను కొన్నదా? ఎవరుచెప్తారు సమాధానం?

వెల్లూరు —ఆర్. వి. కృష్ణారావు

o o o

దేపూరు హరిజనుల దీనస్థితినిగూర్చి మీరు వ్రాసింది అక్షరాలానిజం. ఊర్లో అంటరానితనం ఈనాటికీ వెర్రితలలు వేస్తూంది. ఒకప్పుడు హరిజనులు చెప్పులతో వీధిలోనడిచేనేరం అన్పడదికాని వడలిందిగాని, తెల్లగుడ్డలు వేసుకొంటే తప్పు. కొవిసెళ్ళదానివద్ద దూరంగా హరిజనులు తాడిపోస్తే పోయించుకో వల్సిందే! కూలికి పోయినప్పుడుకూడా మధ్యాహ్నం అన్నం, నీళ్ళు దోసిళ్ళలో నే! గమిక్షోటే అంబలిగి, పగ్గాలపట్టుకొని నడిపించుకుపోవల్సిందేతప్ప, హరిజనులు బండిమీద కూర్చోకూడదు ఇంకా [illegible] వంటి గోపిపెట్టుకొని

## మేము-మీరు

పోవల్సిందేతప్ప, అద్దుగడ్డకట్టుకొని మంగలు వచ్చకూడదు. టీకొట్లలో హరిజనులు వేరే గ్లాసుల్లో తాగాల్సిందే! స్కూలుకో హరిజనుల పిల్లకాయలు దూరంగా కూర్చోవాలి.

అనేక గ్రామాలలో ఇప్పటికీ హరిజనుల పరిస్థితి హీనంగావుంది; కానీ దేపూరులో మరీఘోరంగావుంది. దీన్ని గూర్చి జిల్లాఅధికారులు విచారణజరపడం అవసరం.

ఆత్మకూరు —ఒకరు

### భవిష్యత్తు కాలదన్నాడా?

శ్రీనివాసులురెడ్డి భవిష్యత్తును కాలదన్నుకొన్నారని మీరు వ్యాఖ్యానించారు. (కాంగ్రెస్ ఐ) భవిష్యత్తు నెవరూమార్చలేరు.

—కొరవ 9వ పేజీలో







THE KOVUR COOP. SUGAR FACTORY LIMITED
NELLORE.

## TENDER CUM NEGOTIATE NOTICE

Sub: Cane Transport from Villages to the factory-Tenders Called for - Regarding.

Sealed Tenders are invited from the Transport contractors / Lorry Owners / Transport Associations for transport of Sugarcane from the fields in Nellore District to the Factory at Pothireddypalem, Kovur Taluk, Nellore District on the sole responsibility of the Contractor for the season 1982-83. The Contractor shall be in a position to keep 50(fifty) lorries at the disposal of the factory for about four months to transport cane from the fields.

The offer must be accompanied by Rs. 2000/- (Rupees Two thousand only) by means of Demand Draft drawn on State Bank of India, Nellore in favour of the Kovur Coop. Sugar Factory Limited, Nellore towards tender deposit.

The terms and conditions of the tender schedule are available in the Office of the Kovur Coop Sugar factory Ltd, which will be supplied on written requisition to the interested Contractor on any working day during office working hours.

The tenders shall quote the rates on the basis of per M. T. / K. M.

Tenders will be accepted upto 2-00 P. M. on 30-10-1982 and the tenders will be opened in the presence of the Tenderers / authorised Agents at 3-00 P. M. on the same day.

Managing Director reserves the right to accept or reject any tender without assigning any reasons.

Date: 14-10-82
Place: NELLORE

MANAGING DIRECTOR.

# వాకాడు తాలూకా వల్లకాడుగా మారింది-
# నాయుడుపేట తాలూకా నాశనమైపోయింది!

18 తేది తుఫాను జిల్లా అంతటినీ ముట్టడించింది గాని; దాని ప్రభావం మాత్రం నాయుడుపేట, వాకాడు తాలూకాలలో తీవ్రంగా, మూడింతలగా వుంది. జిల్లా అంతటికి అది గట్టి తుఫాను; ఈ రెండు తాలూకాలకు మాత్రం అది పెనుతుఫాను ప్రళయం.

ఈ రెండు తాలూకాలలోని 70, 80 గ్రామాలలో తుఫాను విలయతాండవం

> **జిల్లాలో తుఫాను బీభత్సం**

చేసింది. ఆ కరాళనృత్యానికి ఈ గ్రామాలు పూర్తిగా చితికిలిన ఆకుల్లా రెపరెపలాడి పోయాయి; తల్లడిల్లిపోయాయి.


అసలింతదాకా కొన్ని గ్రామాలలో నష్టం ఎంతవున్నదికూడా అంచనాలేని అయోమయస్థితి నెలకొనివుంది. రక్షణ సంబంధాలు తెగిన గ్రామాలు, సమాచారం అందని గ్రామాలుకూడా వున్నాయి. ఐతే

లలో కరెంటు స్తంభాలు నేలకూలాయి; భూమాతకు సాష్టాంగ దండప్రణామం చేస్తున్నట్లుగా, రాతులు బారులుగా వంగిపోయాయి. కరెంటుతీగలైతే, తెగి, గడ్డివామంతరకి చుట్టలు చుట్టుకొని పొలాలలో, రోడ్లమీద పడివున్నాయి.

నాయుడుపేట సబ్‌స్టేషన్‌మీద పెద్ద చెట్టొకటి విరిగిపడి ధ్వంసమైపోయింది. ఈ రెండు తాలూకాలకు కరెంటు సరఫరా పునరుద్ధరించడానికి ఎంత వ్యవధి తీసుకొంటుందో ఊహించలేము.

ఇక గుడిసెలు సరే- నామరూపాలు లేకుండాపోయాయి కప్పులు ఎగిరిపోయినవి కొన్ని; గోడలు కూలినవి కొన్ని; గాలిలో చిక్కి, గింగిరాలుతిరిగి, ఛిన్నాభిన్నమైనవి కొన్ని; పెనుగాలిలో పడి ఆనవాలులేకుండా కొట్టుకొనిపోయి, ఎక్కడో దూరంగా పడిపోయినవి కొన్ని.... ఈ రెండు తాలూకాలలోని గ్రామాలలో ఎటుపోయినా సాక్షాత్కరిస్తున్నాయి. పేదవారికి పూరిగుడిసే సర్వస్వం; తనది అనుకున్న ఆ ఆస్తిని సర్వనాశనం చేసి, తృప్తిగా వెళ్ళిపోయింది తుఫాను రక్కసి

చెట్లు కూలడంకూడా ఈ ప్రాంతాల



వాకాడు తాలూకా లబ్బిపాళెంలో కూలిపోయిన గుడిసెలు.

ఒక్కటిమాత్రం ప్రత్యక్షం-ఎక్కడా చెప్పుకోదగిన ప్రాణనష్టంలేదు. నాయుడుపేటలో 12 మంది, వాకాడులో 5 మంది-అంతే! జిల్లాఅంతటికి చావుల్లోకూడా నాయుడుపేట ఫస్ట్!

వాకాడు ప్రాంతంలో కంటికి కన్పించే నష్టం- ముందు పేదవారి పూరిగుడిసె, రెండవది- కరెంటు స్తంభాలు. నెల్లూరు నుంచి వాకాడుకు పోయేమార్గంలో, అటు నుంచి దుగరాజపట్నం వెళ్లేమార్గా

లోనే ఎక్కువ. ఎప్పటివో, ఎన్నేళ్ళనాటివో పెద్ద పెద్దచెట్లు, ఊడలు దిగిన మహావృక్షాలు, గడ్డపారలుపెట్టి కుళ్ళగించినట్లు వ్రేళ్ళతోసహా పెకలించుకొని పడిపోయాయి; రంపాలుపెట్టి కోసినట్లు విరుచుకొని పడిపోయాయి; గొడ్డళ్ళతో నరికినట్లు నేలమీదకు విరిగిపడ్డాయి. మనుబోలుదగ్గరమొదలు, మేలుపాకదాకా ట్రంకురోడ్డు మీదకూడా చెట్లు కూలిపోయాయి. వాకాడుకు పోయేదారిలో కడి



దుగరాజపట్నం పొలిమేరలో గుడిసెమీద చెట్టు విరిగి పడింది

వేడు వద్ద ఒక పెద్ద మర్రిచెట్టు రోడ్డుకు అడ్డంగా విరిగిపడి, రెండురోజులపాటు రాకపోకలను స్తంభింపచేసింది.

చెన్నూరు, కోట వాకాడు ప్రాంతాలలో అరటి, చెరకు, నిమ్మతోటలు సమూలంగా నాశనమైపోయాయి. అరటి తోటల్లో ఒక్కచెట్టు మిగలలేదు; నిమ్మచెట్లు వ్రేళ్ళతోసహా కదిలిపోయి నేలవాలాయి; చెట్టుమీద కాయ, పిందె, పూత సర్వం పెనుగాలి విదిలింపుకు రాలిపోయి కొమ్మలు మిగిలాయి. నిమ్మరైతుకు కోలుకోలేని కష్టం; పూడ్చుకోలేని నష్టం. నోటిదాకావచ్చి, నేలపాలైన పంటను చూసుకొని రైతులు కన్నీరు చిందించుకుంటున్నారు: కుమిలి కుమిలి ఏడుస్తున్నారు.

విద్యానగర్, వాకాడు సంస్థలనుకూడా తుఫాను విదిలించివేసింది. ఇంజనీరింగ్ కాలేజి గోడ వేసిన షెడ్లు నామరూపాలు లేకుండాపోయాయి. వృద్ధుల శరణాలయం కుప్పకూలిపోయింది. కోటలో హైస్కూలు రేకులుగాలిపటాలమాదిరి ఎగిరిపోయాయి. కొన్నిగ్రామాలలో పూరిగుడిసెలతోపాటు రేకుల ఇళ్లకూడా సర్వనాశనమైనాయి; కొన్నింటిలో రాతికట్టుబడి ఇళ్లు తప్ప మిగతాఊరంతా శ్మశానమైపోయింది. గొర్రెలు, బర్రెలు వేలాదిగా చచ్చాయి.

కొట్టాలకూలి సమాధి అయినవి కొన్ని అయితే, గాలికి చెదిరి గుంటల్లో, వీళ్లల్లో పడి ప్రాణాలు కోల్పోయినవి కొన్ని కోటలో, మర్రి కోటయ్య అనే హరిజనుడికి ఒక ర్యాంకు ఇటీవలే 21 గొర్రెలిచ్చిందట- వాటిలో 15 పీనుగులై వచ్చాయి.

కోట, గూడూరు, నాయుడుపేటలలో అప్పటికప్పుడు ప్రజాసంఘాల వారు పునరావాస కేంద్రాలను ఏర్పాటుచేసి, వీటన్నింటికీ సంరక్షణ కల్పించే స్థితి లేదు. కాని, కరెంటు లేకపోవడంతో అవి మూగనోము పట్టాయి. నాయుడుపేట యువకులు అగ్రహారంపేట వంటి ప్రాంతాలను చూసి వీళ్ల కొమకొక్క మ్రొక్కుకొంటున్నారు. రిందెనీరు

రూపాయి; మూకుడి-దెబ్బైతే రెండు రూపాయలు- బ్రెడ్లు, కొటి బరువిక్కే గతి. చెన్నూరు పరిస్థితి ఇంకా దారుణం. గోవిందరెడ్డిపాలెం పెద్దగిరా గ్రామాలలో ఉప్పెననీటికి బావులు ఉప్పునీరైపోయాయి. అవే కాచి, వడబోసుకొని త్రాగుతున్నారు.

> మా ప్రత్యేక విలేఖరి

రావూర్, తుపాకులపాడు, నాయుడుపేట మొదలైతే, సహాయంలో సంక్రం

—గరవ 12 వపేజీలో

## గోడౌను బాడుగకు యివ్వబడును

నవాబుపేటలో (B. V. S. గర్ల్స్ హైస్కూలు వెనుకవైపు) అన్ని వసతులు గలిగిన 48' x 40' కొలతలుగల ది నెల్లూరు సెంట్రల్ కో ఆపరేటివ్ కన్స్యూమర్స్ స్టోర్సు వారి గోడౌను బాడుగకు యివ్వబడును.

-పూర్తి వివరములకు-

కె మల్లారెడ్డి B A.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,

N. C. C. C. స్టోర్స్ - నెల్లూరు.-2



HALLWYN REFRIGERATORS

WITH FANTASTIC OFFSEASON DISCOUNT PLUS

ONE TABLE TOP FREE WITH 165 Ltrs. REFRIGERATORS

AUTHORISED DEALERS

REDDY & REDDY

TRUNK ROAD, NELLORE.

Phones: Off. 3666 Res: 5001

NAGA

# తుఫాన్ చావులు ఎన్ని?

తుఫాను తీవ్రత్వంలో ఎంతమంది ప్రాణాలు కోల్పోయారన్నది యింతదాకా స్పష్టంగా తెలియరావడంలేదు. మనకే కాదు; ప్రభుత్వాధికారులకుకూడా సమగ్రమైన సమాచారం యింతవరకు రాలేదు.

ఐదుతో ప్రారంభమైన సంఖ్య ఇప్పటికి 24 కి చేరింది. అది అంతటితో ఆగుతుందనుకోడానికిలేదు. మృతులవివరాలు రోజూ కలెక్టరాఫీసుకు అందుతూనే ఉన్నాయి. ఇక రెండుమూడు రోజుల్గానీ మృతులసంఖ్య నికరంగా తేలేట్టులేదు పైగా యిప్పుడు మృతులసంఖ్య తెలుస్తూందిగాని. వారిలో కొంతమందిపేర్లు, వివరాలు తెలియడంలేదు.

ఇప్పటికి అందిన వివరాలు ఇవి—

నెల్లూరు తాలూకా

టౌనులో రెండుచావులు—శివాజీనగర్‌కు చెందిన ఉమ్మిడిశెట్టి చిన్నయ్య (50): శ్రీనివాస అగ్రహారం చీకోలు సుబ్రహ్మణ్యం. కసుమూరు—దొడ్డక మస్తానయ్య (50), నారికేళపల్లిలో ఒకరు. సర్వేపల్లి—ఆదిపూడి సీతయ్య.

నాయుడుపేట తాలూకా

రోసనూరు—వాకాటి సుబ్బయ్య (70) గ్రద్దగుంట—తైదల రామస్వామి (40): భీమవరం—శీలం తిరుపాలు(45), మద్దెల రామలక్ష్మమ్మ (60): పోలమ్మూరు—జ్యోతి చిన్నయ్య (4): ఓజిలి—వేముల చిన్నప్ప; మొలకలపూడిలో ఒకగిరిజనుడు. పూడేరులో ఒక గిరిజనుడు

ఇవి అధికారికంగా ధృవపడిన పేర్లు. ఇవిగాక చిరమనాలలో ఇద్దరు, పెదపరియరాజాపాళెంలో ఒక స్త్రీ, నాయుడుపేటలో ఒక ఏడేళ్ల పిల్లవాడు చనిపోయారని అంటున్నారు. అంటే నాయుడుపేట తాలూకాలో మొత్తం 12 చావులన్న మాట.

సూళ్లూరుపేట

కర్లంపాడు—అన్నంశెట్టి కన్నయ్య అనే రైల్వే గ్యాంగ్‌మన్. దొరవారిసత్రం, కొత్తపల్లి గ్రామాల్లో చెరొకరు—పేర్లు తెలియలేదు.

వాకాడు

గొల్లపాళెం—ఉమ్మడి ఎర్రయ్య (60), ఏలూరు కోటయ్య (55), నెల్లిపూడి—బిందె బోడయ్య కొత్తపాళెంకు చెందిన మరొకరు

> ప్రభుత్వ సంఖ్య 24-
> మా లెక్క 33-
> ఇంకా ఎక్కువే
> వుండాలి?

రాపూరు

జోరేపల్లి చెర్లోపల్లి—తురకా ఎర్రయ్య (60), పంగిలి—అన్నమ్మ (60), గరిమెనపెంట—కూనిపూడి వెంకటమ్మ (15)

ఇందుకూరుపేట

పాపిరెడ్డిపాళెం—తూపిలి రాజయ్య (55), వల్లూరు—పత్రా సుబ్బమ్మ.

గూడూరు తాలూకా బద్దెవోలులో ఒకరు, వెంకటగిరి తాలూకా బైరవరంలో ఒకరు, కోవూరుతాలూకా నార్తమోపూరులో ఒకరు, చనిపోయారని తెలుస్తూంది. ఆత్మకూరు తాలూకా మంగుపల్లిలో చిట్టూరు వెంకటశెట్టి చనిపోయాడట.

అధికార సమాచారంతోపాటు, మాకు అందిన సమాచారంతో కూడా కలిపి మొత్తం 33 చావులయ్యాయి.

ఈ చావులు యింతటితో ఆగేట్టులేవు.

## రాజీనామా

(6వ పేజి తరువాత)

జన అయినపుడు, ఆ దృష్టితోనే సహాయక వర్గాలలో వివక్షత చూపబడినపుడు, అలాంటి ప్రజావ్యతిరేక ప్రభుత్వ పంథాకు నిరసన తెలియజేయక తప్పడంలేదు. కార్మిక ప్రజల ముందు చిన్నపోయున్నాగా, నిర్వ్యయోజనకరంగా విలబడడానికి నాకు ప్రజా ప్రాతినిధ్యం దేనికి? సీతి, నిజాయితీలకు తావులేకుండాపోయిన దశలో గానవ వర్గతత్వం, అందులోను అధికార పార్టీ సభ్యుణ్ణిగా కొనసాగడం మహాపరాధంగా భావిస్తున్నాను. 1979 మే నెలలో యిలాంటి విపత్కర పరిస్థితులలోని బాధితులకోసం చేపట్టబడిన సహాయక కార్యక్రమాలకు ఈనాడుతీసుకోబడుతున్న సహాయక వర్గాలకు వ్యత్యాసం ఎందువల్ల యేర్పడిందో పాలకులకే తెలియాలి.

"ప్రజా శ్రేయస్సుకు ప్రధానంగా ఎంచుకొని, పార్టీ ప్రతిష్ఠను పెంచేవిధంగా చేపట్ట బడాల్సిన కార్యక్రమాలు కేవలం వర్గరాజకీయాలకు పరిమితమై, వివాళకరంగా తయారయినాయి. ఏ నాయకుడో బలపడడాన్ని, ఏ వర్గమో ప్రయోజనాన్ని పొందడాన్ని దృష్టిలో వుంచుకొని కార్యకలాపాలు సాగడం దురదృష్టకరం.

"ఈస్థితిలో ఆ వాంఛనీయ, విచ్ఛిన్నకర విధానాలకు ఆధార భూతులయిన అధినేతల ధోరణులకు, ప్రభుత్వ పోకడలకు నిరసన తెలుపుతూ, కానిసభ్యునిగా కొనసాగడం అనుచితమనే అభిప్రాయానికివచ్చి ఆ పదవికి రాజీనామా సమర్పిస్తున్నాను."

(6 వ పేజి తరువాత)

వెంకటేశ్వరరావు లోగడ కావలిలో బి. ఐ. గా వున్నారట.

## సంతాపం

బుచ్చిరెడ్డిపాళెం, అకుంఠిత కాంగ్రెస్ వాది, మద్రాసురాష్ట్రంలో ఎం.ఎల్.సిగా పనిచేసిన స్వర్గీయ రేబూరు సుబ్బరామిరెడ్డి సహధర్మచారిణి శ్రీమతి లక్ష్మమ్మ 18 తేది కాలధర్మం చెందింది. ఆమెకు ముగ్గురుకుమారులు, ఐదుగురుకుమార్తెలు.

లక్ష్మమ్మగారు ఉదారురాలు, శాంతమూర్తి, ప్రత్తమహాద్వి. ఆమె మరణానికి చింతిస్తూ, ఆమె కుటుంబానికి గాఢసంతాపాన్ని తెలియజేస్తున్నాము.

## నెల్లూరు బజారు

| | | |
|---|---|---|
| మొలగొలుకు 9672, 74 | పుట్టి 1కి | 1450-00 |
| ఐ. ఆర్. 20 | .. | 1400-00 |
| 2508 | .. | 1400-00 |

### జనరల్ నోటీసు

నెల్లూరు ప్రిన్సిపల్ డిస్ట్రిక్టు మున్సిఫ్ కోర్టులో

I. A. 1067/82 O. S. 819/82

1) వాకాటి దయాకరరెడ్డి, 2) బి. వి. క్రిష్ణారెడ్డి —పిటీషనర్లు/వాదులు

Vs.

1) కోలగట్ల వెంకటేశ్వరరెడ్డి, 2) కోలగట్ల రాజగోపాలరెడ్డి 3) కోలగట్ల మోహనరెడ్డి 4) కె. రవీంద్రరెడ్డి 5) నారికేల వెంకయ్య 6) వి. రాఘవయ్య 7) నెల్లూరు పెంచలయ్య 8) నెల్లూరు సుందరయ్య 9) తాటికొండ పుల్లయ్య 10) తాటికొండ తిరుపాలయ్య 11) మువగా గురవయ్య

రెస్పాండెంట్లు/ప్రతివాదులు

ఇందుమూలముగా బహిరంగ ప్రజలకు తెలియజేయడమేమనగా, పై పిటీషనర్లు పొట్టెంపాడు గ్రామం ఏరియాలో సర్వేపల్లి రిజర్వాయరు చ్యానెల్ నెం. 7 క్రింద వున్న రైతుల తరఫున పై రెస్పాండెంట్లపై దావా వేయుటకుగాను రిప్రజెంటేటివ్‌గా కోరుతూ పై కోర్టులో పిటీషను దాఖలుచేసి ఉన్న దానిమేలా సదరు పిటీషను విచారణకు 25-11-82 తేదికి వాయిదా పడియున్నది. ఈ విషయమై ఆక్షేపణలున్నచో సదరు తేదికి పై కోర్టులో ఉ॥ 10 గంటలకు హాజరుపడి ఖుద్దునగాని వకీలుద్వారాగాని మనవి చేసుకోవలసినదిగా తెలుపుచున్నాము.

1) బి. వి. రమణారెడ్డి
2) ఎస్.కె. యూసఫ్
పిటీషనరు/వాదుల తరఫున అడ్వకేటు


### ••• ఉత్తరక్రియలు



స్వర్గీయ రేబూరు సుబ్బరామిరెడ్డిగారి ధర్మపత్ని

లక్ష్మమ్మగారు

18-10-82 తేది సోమవారం పరమపదించిరి.

-వారి ఉత్తరక్రియలు-

27-10-82 తేది బుధవారం నిలుపు

28-10-82 తేది గురువారం ఎత్తురేపు

బుచ్చిరెడ్డిపాళెంలో, మా స్వగృహమున జరుగును.

ఆమె ఆత్మశాంతికి భగవంతుని ప్రార్థిస్తూ

కుమారులు : రఘురామిరెడ్డి, రాధాకృష్ణారెడ్డి, నారసింహారెడ్డి,
కోడళ్లు : ప్రమీలమ్మ, శకుంతలమ్మ, రూప్ని,
కుమార్తెలు : వంగల్లు శేషమ్మ, వంగల్లు కౌసల్యమ్మ, పూండ్ల కనకమ్మ, కేతిరెడ్డి ప్రభావతమ్మ, మారంరెడ్డి దేవసేనమ్మ
అల్లుళ్లు : పూండ్ల వెంకటరమణారెడ్డి, కేతిరెడ్డి చంద్రశేఖరరెడ్డి, మారంరెడ్డి రామసుబ్బారెడ్డి.
సోదరులు : వంగల్లు చంద్రారెడ్డి, వంగల్లు రాజశేఖరరెడ్డి. సోదరి : కూకటి అన్నపూర్ణమ్మ.

-మరియు కుటుంబ సభ్యులు

# సినీలోకంపై తెలుగుదేశం ప్రభావం?

మొన్న అక్టోబరు 15 తేదీన ఏలూరు సమీపాన పెదపాడు అనేచోట్లో 'పిచ్చి వెంతులు' షూటింగ్ జరుగుతుంది. మురళీ మోహన్, సత్యనారాయణ, నూతన ప్రసాద్, గిరిబాబు వగైరా లు పాల్గొంటున్నారు. అదేరోజు ఆ ఊరికి 'తెలుగుదేశం' పార్టీ నాయకుడు ఎన్. టి. ఆర్. వచ్చారు - కరువుగాడితుల సహాయ నిధి వసూలు చేస్తూ. షూటింగ్‌లో వున్న వారు తలాకొంత విరాళమిచ్చారట.

ఈ సంఘటనకు రాజకీయ ప్రాధాన్యం వుండనే ప్రచారం వచ్చింది. మురళీమోహన్,

## సినిమా

గిరిబాబు, నూతనప్రసాద్ తదితరులు "తెలుగుదేశం" పార్టీని బలపర్చబోతున్నారని వదంతి ప్రారంభమయింది. వీరే కాదు; ఇంకాకొంతమంది దర్శకులు నిర్మాతలుకూడా ఎన్. టి. ఆర్. మద్దతుగా ఎన్నికల్లో ప్రచారానికి రావచ్చు.

సత్యనారాయణ ఎటువైపు అనే సంశయం చాలామందిలో వుంది. కానీ ఇప్పుడు ఆయనకూడా ఎన్. టి. ఆర్. వైపే అని తేలిపోయింది

ఇక కాంగ్రెస్ తరఫున ఎవరుంటారంటే, ఫలానావారని ఇదమిత్థంగా చెప్పలేము. పేకేటి శివరాం, మహారథి వంటి లైట్‌వెయిట్స్ మాటకేమొచ్చెగానీ, కృష్ణ వైపు అందరిదృష్టీ వుంది. అందుకు శివాజీ గణేశన్ పాత్ర ధర్మం వుండవచ్చునంటు న్నారు. చూద్దాం!

### బాలకృష్ణకు ప్రోత్సాహం?

ఎన్. టి. ఆర్. రాజకీయాల్లో ప్రవేశించడంతో, ఆయనకుమారుడు బాలకృష్ణను నటుడుగా పెంచాలనేప్రయత్నం జరుగుతుందని అంటున్నారు. బాలకృష్ణ ఇప్పటిదాకా సొంతచిత్రాల్లోనే నటించాడు. కానీ ఇప్పుడు నిర్మాతల చిత్రాల్లోనటించ డానికికూడా ఒప్పుకోవచ్చునని, ఆవిధంగా ఎన్. టి. ఆర్. పరిశ్రమమీద తనపట్టు నిలబెట్టుకోబోతాడని వినవస్తోంది.

ఐతే బాలకృష్ణ ఎంతవరకు ఆస్థాయిని అందుకొని, తండ్రికితగిన తనయుడని పించుకొంటాడనేది చూడాలి.

### మిక్కిలినేనికి కళాప్రపూర్ణ

రంగస్థలనటుడుగ కంటే, సినీనటుడుగా ప్రసిద్ధుడు, 'ఆంధ్ర నాటకరంగ చరిత్ర' కారుడు శ్రీ మిక్కిలినేని రాధాకృష్ణ మూర్తికి ఆంధ్ర విశ్వవిద్యాలయం 'కళా ప్రపూర్ణ' డాక్టరేట్ బిరుదునివ్వడానికి నిర్ణయించింది. 22 తేది జరిగే స్నాతకోత్సవంలో ఈ డాక్టరేట్ యిస్తారు.

రాధాకృష్ణమూర్తి తెలుగు నాటక రంగానికి చేసిన సేవలకు గుర్తింపుగా ఈ డాక్టరేట్ యిస్తున్నారు. మన విశ్వవిద్యాలయాలు కూడా ఒక్కొకసారి పొరపాటున యిట్లాంటి మంచిపనులు చేస్తుంటాయన్న మాట!

### పరిశ్రమగా గుర్తింపు!

సినిమారంగాన్ని ఒక పరిశ్రమగా రాష్ట్రప్రభుత్వం ఇన్నేళ్ళకైనా గుర్తించినందుకు సంతోషం. ఈ గుర్తింపు వల్ల సినిమారంగానికి 'పరిశ్రమ'లో వుండే అనుకూలాలు ప్రతికూలాలన్నీ ఏర్పడ్డాయి. పరిశ్రమలకు బ్యాంకులు అప్పులిస్తాయి; మరి సినిమాలు తీయడంకూడా పరిశ్రమే గనుక, చిత్రనిర్మాణానికికూడా అప్పులిస్తే, నిర్మాతలకు మార్వాడీల బెడద తప్పుతుంది!

# రెండు పడవలలో ఎన్.టి.ఆర్!

ఎన్. టి. ఆర్. ఒకేసారి రెండు పడవలపై ప్రయాణం సాగించాలనుకొంటున్నారా?

- ఈ ప్రశ్న యిప్పుడు సినీపరిశ్రమనే గాక, ఇటు రాజకీయరంగంమీద ఆసక్తి అభిరుచివున్నవార్నికూడా వేధిస్తోంది. ఇటీవల ఎన్. టి. రామారావుగారు ఒకానొక 'బోధివృక్షం' క్రింద పత్రికా విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ, తాను నట జీవితాన్నుంచి పూర్తిగా విరమించుకోవటంలేదని అన్నారు. లోగడ ఆయన చేసిన ప్రకటనలకు దీనికి చాలా తేడా కన్పిస్తోంది.

దేశంకోసం, తెలుగుప్రజల గౌరవాన్ని పరిరక్షించడంకోసం తాను తన ఇరవై సినీజీవితాన్ని త్యాగం చేస్తున్నానని ఆయన ఒకప్పుడన్నారు. 'తెలుగుదేశం' పార్టీని ఏర్పరచినప్పుడు, అంతకంటే స్పష్టంగా, తాను దాదాపు మూడుదశాబ్దాల నటజీవితం దిగ్విజయంగా గడిపి, తెలుగుప్రజలకు సేవచేసేకాన; ఐతే ఇప్పుడు తెలుగువారి పరువు మంటకలిసిపోతుంటే సహించలేక, ఇన్నాళ్ళు తనను పోషించిన ప్రజలకోసం తన సినీజీవితాన్ని త్యాగంచేసి, రాజకీయాల్లో దిగుతున్నానని ఆయనన్నారు.

పైగా ఆయన సినీజీవితం 'నాదేశం'తో ప్రారంభమై, 'నాదేశం'తో ముగుస్తుందని కూడా ప్రచారం జరిగింది. ఇకపై చిత్రాల్లో నటించేదిలేదని; 'నాదేశం' చిత్రాన్ని తాను రాజకీయాల్లో ప్రవేశించకముందే ఒప్పుకొన్నాను గనుక, దాన్ని పూర్తి చేయడం తన నైతికధర్మం గనుక, 'ప్రజా జీవితం'లో పీఠిక చెప్పుకొని, ఆ చిత్రాన్ని పూర్తిచేస్తున్నాననికూడా అన్నారు; అనుకొన్నారు.

ఇప్పుడు 'నాదేశం' పూర్తయింది. ఇక రామారావుగారి దృష్టి, కృషి అంతా "తెలుగుదేశం" మీదనే లగ్నమవుతుందని; సినిమా షూటింగుల జోలికి పోయే సరికి వుండబోదని చాలామంది అనుకొన్నారు. కాని ఇప్పుడాయన తన సినీరంగ నిష్క్రమణ తాత్కాలికమేనని; కావలసిన ఎన్నికలు పూర్తయ్యేంతదాకా తానే సినిమాల్లో నటించనని; తర్వాత యథాప్రకారం సినిమాల్లో నటించే అవకాశం వుందని ఆయన అన్నారు.

సినిమాల్లో నటించడం మానెయ్యాలని తొలుత తాను నిర్ణయించుకున్నా, ఆ నిర్ణయం సరైనదికాదని తర్వాత అనిపించిందట. సినిమాల్లో నటించడం ఆయనకే గాక, 'తెలుగుదేశం' పార్టీకికూడా మంచి దని ఇప్పుడు నిర్ణయించారట. అందుచేత 'సినిమా ఇమేజ్' వుంటుందని; అది పార్టీ విస్తారానికి ప్రగతికి దోహదమిస్తుందని ఆయన అన్నారు.

'పాలిటిక్స్ అప్పుడప్పుడు షేక్ చేస్తుంటేనేగాని పొలిటీషియన్ కానేర' దని శ్రీమాన్ గిరీశంపంతులుగారు (ఈ పాత్రను రామారావుగారే ధరించారు) చెప్పినమాత్రేని రామారావుగారు పూర్తిగా ఒంటబట్టించుకున్నట్టున్నారు కాకపోతే, ఒకప్పుడు సినిమా రంగంనుంచి విరమించుకొని, తన శేషజీవితాన్ని నిస్వార్థంగా ప్రజాసేవకే వినియోగిస్తాననడ మేమిటి, ఇప్పుడు అది సరికాదని, సినిమాల్లో నటించడంవల్లనే తన పార్టీకి లాభం కాబట్టి విరమించలేననడ మేమిటి?

రామారావుగారు సినిమాల్లో నటించవచ్చు, మానుకోవచ్చు; అది ఆయన వ్యక్తిగత విషయం. కానీ ఒక పార్టీకి నాయకుడుగా, రాష్ట్ర ప్రజలకు సారథ్యం వహించడానికి ముందుకు వస్తున్న నాయకుడుగా ఈ విరుద్ధ అభిప్రాయ ప్రకటన హాస్యాస్పదంగా వుంది. పైగా తాను సినిమాల్లో నటిస్తే, ఇమేజ్ (గ్లామర్ కాదట) పార్టీకి ఉపయోగపడుతుందనడమేమిటి? తన సినిమా గ్లామరు (పోనీ, ఇమేజ్ అనే అందాం)తో పార్టీని పటిష్ఠం చేయాలనుకొంటున్నారా? సినిమా గ్లామర్‌పై ఆధార




ద్విపాత్రాభినయం?

పడిన పార్టీ అదెంత కాలం నిలుస్తుంది?

రామారావుగారు లోతుగా ఆలోచించి నిర్ణయం తీసుకునేవ్యక్తి. ఆరు నెలల క్రితం సినిమారంగంనుంచి విరమించబోతున్నానని ప్రకటించినప్పటి ఆయన ఆలోచన వేరు; ఇప్పుడు తిరిగి సినీజీవితంనుంచి విరమించబోనన్నప్పటి ఆయన ఆలోచన వేరు అయివుండాలి. సినిమాల్లో నటన

— తరువాయి 12 వ పేజీలో



వేదాయపాళెంవద్ద గోడౌన్లమీద రేకులు అయిపులేకుండా ఎగిరిపోయాయి చూడండి.

# ఉప్పెన

(మొదటిపేజీ తరువాయి)

మీద దాదాపు వాటగడుగుల పైగా లేస్తువచ్చాయని అధికారులు చెప్తున్నారు. ఒకి గ్రామాలకు యింతమించు ఫర్లాంగుదూరంలో వున్న పడకలోపల్ని ఉప్పెన ముట్టుముట్టిన గుర్తులు ఇప్పటికీ స్పష్టంగా కనబడుతున్నాయి.

దుగరాజపట్నం ప్రాంతంలోని దాదాపు ముప్పయి గ్రామాలకు ఈ ఉప్పెన తాకిడి వున్నట్టుంది.

శ్రీనివాసపురం, మూలపడవ, కొండూరుపాళెం, రాశిగుంటపాళెం, బురదగాలికొత్తపాళెం, వాడిగుంటపాళెం, పల్లంపర్తి, నిడిగుర్తి, పేరిగాడితిప్ప, నిమ్మవానితిప్ప, పంబలి, తీపలపూడి, వెంబేటిపాళెం, చిన్నతోట వగైరా గ్రామాలు ఉప్పెనలో చిక్కుకొని, జలమయమై పోయి వున్నాయి. ఇవన్నీ దుగరాజపట్నానికి చూర్పున వున్న గ్రామాలు. వీటిలో గుడిసెలన్నీ కొట్టుకపోయాయి; తుఫాను షెల్టర్లలో జనం తలదాచుకొని ప్రాణాలు కాపాడుకో గల్గారు. ఈ గ్రామాలన్నీ 20 తేది దాకా ప్రపంచంతో సంబంధంలేని ద్వీపాల మాదిరి వుండిపోయినాయి.

ఎక్కువగా వెస్తవారు సముద్రం మీదికివెళ్ళి చేపలు పట్టుకొన్ని పొట్టపోసుకునే కష్టజీవులు. వాళ్ల జీవనాధారమైన పడవల్నికూడా ఈ ఉప్పెన హరించేసింది. చేపలుపట్టే పడవలేకాదు; బకింగ్‌హాం కాల్వద్వారా మద్రాసుకు బియ్యం, కట్టెలు రవాణాచేసే దాదాపు పది పెద్ద పడవలు లంగరుతెంచుకొని కొట్టుకపోయాయంటే, ఉప్పెన ఎంత ఉధృతంగా వచ్చిందో ఊహించుకోవచ్చు. ఒక పెద్ద పడవ బకింగ్‌హాం కాల్వకు ఫర్లాంగు దూరంలో ఎత్తయిన రోడ్డుమీదికి కొట్టుక పోయింది. మరికొన్ని పడవలు యింకా దూరంగా పడకతోపుల్లో తేలాయి.

ఉప్పెనకు గురైన గ్రామాలకు సహాయం వెంటనే అందాలి; పూర్తిగా అందచేయాలి. ప్రాణనష్టం లేకపోయినా, పశునష్టం ఆస్తినష్టం జాస్తిగానేవుంది. తుపాను ప్రళయ భీకరరూపాన్ని ప్రదర్శించిన ప్రాంతం ఇది. తుపాను బీభత్స దృశ్యాలు ఇక్కడ కనిపించినంత ఘోరంగా దారుణంగా మరెక్కడా కనబడవు.


ఆహ్వానము

27-10-82 తేది బుధవారం

ఉదయం 7-30 గంటలకు

శ్రీ మారుతీ

నర్సింగ్ హోమ్

(2వ టవును పోలీస్‌స్టేషను ప్రక్కన)

3/65 నవాబుపేట - నెల్లూరు.

శ్రీ రామకృష్ణ సేవాశ్రమము పీఠాధిపతులు

శ్రీశ్రీశ్రీ పూర్ణానందజి మహారాజ్ గారు

M. Sc. Ph. D. (U.S.A.)

ప్రారంభోత్సవము చేసెదరు.

తాము విచ్చేసి మమ్ము ఆశీర్వదించ ప్రార్థన.

డా॥ ఎన్. శ్యామలారెడ్డి M. B. B. S.

బి. మోహనరామిరెడ్డి.


## వాకాడు నాయుడుపేట

(5 వ పేజి తరువాయి)

సూళ్లూరుపేట ఫస్టుగావుంది. శ్రీహరికోట ప్రాంతంలో తుపాను తీరం దాటింది కాబట్టి సూళ్లూరుపేటకో ఎక్కువ నష్టంఅనే ఊహ మీద ఈ తాలూకాలో డబ్బు బియ్యం కుమ్మరిస్తున్నట్లున్నారు. కానీ, నిజానికి సూళ్లూరుపేటనష్టం, మిగతా ప్రాంతాలతో పోలిస్తే చాలా స్వల్పం.

సూళ్ళూరుపేటలో తుఫానులేదు; కుంభవృష్టిగా వర్షంమాత్రం కురిసింది. దీని ఫలితంగా తాలూకాలో ఒకటి రెండు చెరువులు తెగాయి. వాటిలో వెలబల్లి చెరువు ముఖ్యమైంది. దీనికి రెండుచోట్ల గండ్లుపడ్డాయి. రెండూ ట్రంకురోడ్డువైపే పడడంతో, రోడ్డుఅడ్డంగా తెగిపోయింది దాదాపు ఆరుగంటలు గంటపడిపోయింది. మూడురోజులపాటు రాకపోకలు స్తంభించి పోయాయి.

ఇంతకు మించి సూళ్ళూరుపేటలో చెప్పుకోదగిన నష్టంలేదు. టౌన్లో ఐతే పౌరజీవితం చెక్కుచెదరలేదు. కరెంటు తీగలుకూడా తెగలేదు; గుడిసె కప్పులు, అక్కడొకటి, ఇక్కడొక్కటిగా మాత్రమే ఎగిరాయి; రేకులు గీకులు భద్రంగా వున్నాయి. టౌనేకాదు, శ్రీహరికోట సమీపంలోని కుదిరి వంటి గ్రామాలలోకూడా చెప్పుకోదగిన నష్టంలేదు. కానీ, ప్రచారం, గగ్గోలు ఎక్కువగా సూళ్ళూరుపేట మంచే వినరావడంవల్ల, అక్కడికే సహాయ కార్యక్రమాలు, నిధులు తరలిస్తున్నారు. కలెక్టర్ కుమారి మజాతా రావుగారు కూడా సూళ్ళూరుపేట జిల్లాలో ఎక్కువగా దెబ్బతిన్నదన్న అభిప్రాయంలో వున్నట్లున్నారు. ఇప్పుడు ఆ తాలూకాలో 21 సహాయక బృందాలు పనిచేస్తున్నాయి. నిన్న సాయంత్రం (20 తేది) వరకు దాదాపు 10 లక్షల రూపాయలడబ్బుపంచి పెట్టారట. ఇందులో నిజంగా అవసరంలోవున్నవారిని ఆదుకొనేందుకు ఉపకరించేది కొంతే; మిగతాదంతా ఎంవి ఏట్లోవేసినట్లే.

ఐతే, సూళ్ళూరుపేటలో సముద్రం వొడ్డునవుండే ఒకటి రెండు గ్రామాలుగట్టి దెబ్బ తిన్నాయి. రాకపోకలకు దారిలేదని, ఆగ్రామాలకు ఇప్పటిదాకాసహాయం అందించలేదు. అదీ సంగతి!

ఇదీ నెల్లూరుజిల్లా దక్షిణ భాగంలో తుఫాను కథాకమామీషు ఈ తుఫానువల్ల వాకాడు తాలూకా వల్లకాడైపోయింది; నాయుడుపేట నాశనమైంది. ఈ దెబ్బనుంచి పేదవాడు కోలుకోగలడుగాని, పేద రైతు మాత్రం తేరుకోలేడు.

## ఎన్. టి. ఆర్.

(11 వ పేజి తరువాయి)

దంతప్ప. మరే 'ప్రజా కార్యక్రమాలు' అంతగాలేని రామారావుగారు తననమేదీకి ఆధారమేమిటో త్వరలోనే తెలుసుకున్నట్టున్నారు. సినీపరిశ్రమనుంచి విరమిస్తే రె.టకెడిన రేపటి అవకాశనికూడా ఆయన భయపడివుండవచ్చు ఎన్నికల్లో తనపార్టీగెల్చి, తాను ముఖ్యమంత్రిఅయితే అప్పటికి సినిమాల అవసరం వుండదు; లేకపోతే ఎం. జి. ఆర్. మాదిరి సినిమాల్లో నటిస్తూనే రాజకీయ జీవితం గడిపాలి- అని ఆయన పరికాత్త ఆలోచనగా వున్నట్టుంది.

సినిమాల్లో నటించడం మానేస్తే తనకు సినీపరిశ్రమనుమీరా నట్టుంటదని రామారావుకు తెలియకపోలేదు. దానికిందులు రాజకీయాధికారం చేజిక్కితే ఫర్వాలేదు. కానీ ఆ అవకాశమూరాక, ఇటు సినిమారంగంకూడా చేజారిపోతే. ఆయన చెప్పినట్లు అది ఆయనకేగాక, ఆయన పార్టీకి కూడా సంచికికాదని అనుకున్నట్లున్నారు.

ఏమైతేనేం, తెలుగుప్రజల కథానాయకుడు సినిమాల్లోమాదిర్నే నిజజీవితంలో కూడా ద్విపాత్రాభినయం సాగిస్తున్నారు. మరి ఈ అభినయాన్ని తెలుగుప్రజలు హర్షించి, 'తెలుగుదేశా'న్ని దాఖలుపహాఠ్ చేస్తారో, లేక పెట్టెలు భద్రంగా తిరుగుటపాలో చేరేస్తారో వెండితెరమీద వేచిచూడాల్సిందే!


రాశి సిమెంటు వినియోగదారులకు

మా విజయదశమి శుభాకాంక్షలు

దేవరాయ ఏజెన్సీస్

పొగతోట - నెల్లూరు, ఫోను: 4343

రాశి

సిమెంటు

మాత్రమే విక్రయించు సంస్థ



గూడూరు మునుస్వామినాయుడు అండ్

నల్లపరెడ్డి వెంకటకృష్ణారెడ్డి

ప్రభుత్వ జూనియర్ కళాశాల

ఇనమడుగు - నెల్లూరుజిల్లా

ఇనమడుగు (కోవూరు తా॥, నెల్లూరు జిల్లా) గ్రామంలో గూడూరు మునుస్వామినాయుడు మరియు నల్లపరెడ్డి వెంకటకృష్ణారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల 1982-83 విద్యా సం॥లో H. E. C, C. E C., Bi. P. C., M. P. C. గ్రూపులలో మొ॥ సంవత్సరం తరగతులు ప్రారంభించుటకు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జి. ఓ. యం. ఎస్. నెం. 844, విద్యా (V) తే 16-10-82 ది ప్రకారం అనుమతించబడి, కళాశాల నడుపుటకు ఆదేశములు వచ్చినవి.

ఇంటర్ మొ॥ సంవత్సరం తరగతుల గ్రూపులలో చేరు విద్యార్థినీ విద్యార్థుల నుండి దరఖాస్తులు 6-11-82 లోగ, అంగీకరింపబడునని, అడ్మిషన్లు 10-11-82 లోగా జరుగునని, 11-11-82 నుండి కళాశాల తరగతులు ప్రారంభమగునని తెలియజేయడమైనది.

పై కళాశాలకు దరఖాస్తులు, జి. ప. హైస్కూలు ప్రధానోపాధ్యాయులు, ఇనమడుగు, లేక గండవరపు రాధాకృష్ణారెడ్డి కళాశాల ప్రెసిడెంటు నుండి పొందవచ్చును. పూరించిన దరఖాస్తులు, కళాశాల ప్రవేశమునకు పై ప్రధానోపాధ్యాయులకు 6-11-82 లోగా అందవలయును. దరఖాస్తులు, ఇతర కళాశాలలో మొ॥ సంవత్సరం ఇంటర్ చదివే విద్యార్థినీ విద్యార్థులనుండి టి. సి. లపై కూడ, ఈ కళాశాలకు అంగీకరింపబడునని తెలియజేయడమైనది.

గండవరపు రాధాకృష్ణారెడ్డి,

కళాశాల ప్రెసిడెంటు - ఇనమడుగు.